తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 27 ఫిబ్రవరి 2024 8పేజీలు

ముక్కంటి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వచ్చే నెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. కుప్పం పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలివ్వండి

కుంట్రపాకంలో స్థలాలు పంపిణీకి భూపోరాటం

జైల్లోనైనా ఉంటాం - భూములోనైనా ఉంటాం

హథీరాంజీ మఠం భూములను పేదలకు పంచాలి: సిపిఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : కుంట్రపాక వద్ద ఇల్లు లేని నిరుపేదలకు పోరాటాల ద్వారానే ఇల్లు వేఎ స్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామా నాయుడు జిల్లా కార్యదర్శి పి. మురళి అన్నారు. సోమవారం ఉదయం పది గంటలకు తిరుపతి ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద ఇల్లులేని పేదలతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా ఏ.రామానాయుడు, పి.మురళి మాట్లాడుతూ తిరపతి తిరుపతి రూరల్ ప్రాంతా లలో నివాసమున నిరుపేదలకు 35 వేల పైగా జగనన్న ఇంటి పట్టాల మంజూరు చేశారని పేద ప్రజల నివాసానికి అందుబాటులో లేనటువంటి లేఅవుట్లు వేశారా తప్ప ప్రభుత్వం ఇల్లులు కట్టిం చిన పాపాన పోలేదని వాపోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇల్లు కట్టించామని గొప్పలు చెబుతున్నారు తప్ప తిరుపతి నగరానికి వచ్చి ఒకసారి లేఔట్ లలో పరిశీలన చేయాలని దుయ్యబట్టారు. కుంట్ర పాకం వద్ద 612 సర్వేనెంబర్‌లో గల భూమి తిరుపతి రూరల్ ప్రజలకు అనుగుణంగా ఉంటా దని ప్రభుత్వం పేదలకు ఇల్లు లు ఇవ్వడానికి క్లీన్ చేస్తే కొంత మంది కబ్జాదారులు అడ్డుకోవడంతో ప్రభుత్వ అధికారులు వెనుతిరిగారని దుయ్య బట్టారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం భూముల కేటాయిస్తే ఆ భూములన్నీ వివాదాల మధ్య నడుస్తుంటే పేదల ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని అలాంటి పేదలతో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేస్తే పోలీసు యంత్రాంగాన్ని అడ్డుపె ట్టుకొని దౌర్జన్యంగా పేదలను భయభ్రాంతు లను చేసి అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని అన్నారు. భూ కబ్జాదా రుల పైన చర్యలు తీసుకో కుండా

2

--- చంద్రబాబు ---

కుప్పానికి చేసింది శూన్యం

- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

కుప్పానికి భారీగా సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర- చిత్తూరు/ కుప్పం: కుప్పం నియో జకవర్గంలో కేవలం 57 నెలలో 93 శాతం ప్రజలకు నవరత్నాల్లో భాగంగా పలు సంక్షేమ ఫలాలు అందించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం కుప్పానికి హంద్రీనీవాజలాలను విడుదల సందర్భంగా శాంతిపురం మండల పరిధిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో 87 వేల కుటుంబం ఉంటే అందులో 82 వేల కుటుంబాలకు ప్రభుత్వపరంగా కేవలం 57 నెలల కాలంలో పలు సంక్షేమ ఫలాలను అందించినట్లు తెలిపారు. కులాలు మతాలు పార్టీలకు అతీతంగా ఈ సంక్షేమ ఫలాలు

2లో

టీటీడీలో 9వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు పెంపు

మార్చి 1 నుండి స్విమ్స్ పద్మావతి హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం

ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులకు ఉద్వాసన : టిటిడి పాలకమండలి చైర్మన్ కరుణాకర్ రెడ్డి

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండు నెలల వ్యవధిలో ఏకంగా 15 వేల మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను టీటీడీ పాలక మండలి పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ఇదే ప్రథమం. ఒక్కొక్కరికి వారి స్థాయిని బట్టి రూ.5 వేల నుండి రూ.20 వేల వరకు జీతాలు పెంచుతూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది.

వివరాలు మెయిన్‌లో

ఘనంగా స్విమ్స్ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన టీటీడీ చైర్మన్ భూమన

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతిలో 40 ఏళ్ల క్రితం అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పురుడు పోసుకున్న శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) 31వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు స్విమ్స్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం ఘనంగా జరిగాయి. మహతి ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకలకు టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. భూమనతో పాటు తిరుపతి ఎం.పి. డా.ఎం.గురుమూర్తి, తిరుపతి మేయర్ డా.శిరీష, స్విమ్స్ డైరెక్టర్ డా.ఆర్.వి.కుమార్, డీన్ డాక్టర్.అల్లాడి మోహన్, మెడికల్ యునివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్.అపర్ణ ఆర్ బిట్లా, మెడికల్ సూపరిం టెండెంట్ డా.రామ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే ఆర్ఎంఓ డాక్టర్ వెంకట కోటిరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ జయప్రద, డాక్టర్ భారతి, డాక్టర్ శివశంకర్, డాక్టర్ మునస్వామి

2లో

కుప్పానికి చేసింది శూన్యం

(మొదటి పేజీ తరువాయి) అందించినట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా నవరత్నాల ద్వారా 25 లక్షల కోట్ల రూపాయలను అందించగా అందులో కుప్పం నియోజకవర్గానికి 1400 కోట్లను ఇచ్చామన్నారు. చంద్రబాబు నాయుడు ఏనాడైనా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని ప్రశ్నించారు. కుప్పం నియోజకవర్గంలో గతంలో 31 వేల మందికి పెన్షన్ ఇస్తుండగా ప్రస్తుతం 45374 మందికి పెన్షన్లు ఇస్తున్నామని, రైతు భరోసా కింద 44,640 మంది రైతులకు 214 కోట్లను అందించడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలో 93 గ్రామ వార్డు లు నిర్మించి 942 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువేసేందుకు 1400 మంది వాలంటీర్లను నియమించినట్లు చెప్పారు. వైయస్సార్ ఆసరా కింద రాష్ట్రవ్యాప్తంగా 26 వేల కోట్లను మహిళల ఖాతాలో జమ చేయగా కేవలం కుప్పం నియోజకవర్గంలో 448 88 మందికి 172 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. సున్నా వడ్డీ కింద 30 కోట్లు అమ్మ ఒడి కింద 155 కోట్లను మంజూరు చేశామన్నారు. ఈ నియోజకవర్గంలోని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 15755 పట్టాలు ఇచ్చామన్నారు, మరి కొద్ది రోజుల్లో మరో 15 వేల మందికి పట్టాలు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా19921 మంది మహిళలకు 25 కోట్లు కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 64 కోట్లు వ్యయం చేశామన్నారు. ఈ ప్రాంతంలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యా దీవెన వసతి దీవెన ద్వారా 61 కోట్లు కేటాయించమన్నారు. అలాగే కుప్పన్ని మున్సిపాలిటీగా మార్చి అభివృద్ధి పనుల కోసం 66 కోట్లు మంజూరు చేశామని రెవెన్యూ డివిజన్ తో పాటు పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు కూడా తమ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉంటూ 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఏనాడైనా ఈ నియోజకవర్గంలో ఇలాంటి సంక్షేమ పథకాలను అమలు చేశారని ప్రశ్నించారు. కుప్పనికి చంద్రబాబు నాయుడు ఏం చేశారు అన్న విషయంపై ఇక్కడ ప్రజలు ఆయనను నిలదీయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు నేడు హంద్రీనీవా జలాలను కూడా తీసుకొచ్చిన ఘనత తమదేనన్నారు. పార్టీలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నుంచి భరతను ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన మంత్రివర్గంలో స్థానం కల్పిస్తానని తద్వారా ఈ కుప్పం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, అంబటి రాంబాబు, ఎంపీలు మిథున్ రెడ్డి, రెడ్డప్ప, ఎమ్మెల్యేలు ద్వారానాథరెడ్డి, వెంకట గౌడ ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రహ్మణ్యం, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డిసిసిబి చైర్ పర్సన్ రెడ్డెమ్మ కుప్పం రెస్కో చైర్మన్ సెందిల్ కుమార్ పలువురు స్థానిక నేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలివ్వండి

(మొదటి పేజీ తరువాయి) పేదల పైన రెవెన్యూ పోలీస్ యంత్రాంగం ప్రతాపం ఏమిటని వాపోయారు. అదే భూముల్లో వివిధ రూపాలలో పోరాటాల ద్వారానే పేదలకు కచ్చితంగా భూమి పంచుతామని ఎన్ని కేసులు పెట్టినా ఎదిరించి పేదలకు ఇల్లు వేపిస్తామని హెచ్చరించారు. తిరుపతి తిరుపతి పరిసర ప్రాంతాలలో హథిరాంజీ మఠం భూమి లలో భూకబ్జాదారులు అపార్ట్మెంట్లు విల్లాస్ కట్టుకుంటూ ఉంటే మఠం అధికారులు వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా భూకబ్జాదారులు ఇచ్చే ముడుపులు తీసుకొని నిమ్మ కనీరు ఎత్తట్లేదు వ్యవహరిస్తున్నారని వాపోయారు. శ్రీనివాస కళ్యాణ మండపాల వద్ద పేదవాడు చిరు వ్యాపారం చేసుకుంటూ ఉంటే వారిపై దౌర్జన్యం చేసి తొలగించాలని చూస్తే అడ్డుకున్న సిపిఐ నాయకులు పై అక్రమంగా కేసులు పెట్టారని దుయ్యబట్టారు. హతి రాంజీ మఠం భూముల్లో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటం చేసి పేదలకు ఇల్లు పంచుతామని హెచ్చరించారు. అనంతరం ఏవో గారికి అర్జీ ఇవ్వడం జరిగింది ఏవో గారు మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి పేదలకు న్యాయం చేస్తామని అన్నారు. అనంతరం ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది .సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, బి నదియా నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, కేవైరాజా, ఎండి రఫీ, పద్మనాభరెడ్డి, బండి చలపతి ,ఉదయ్ కుమార్ ,రామకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ శ్రీరాములు, జింక నాగరాజు ,సిహెచ్ శివ, కాలయ్య, రామమూర్తి లక్ష్మీ ,మునిశ్వర్, వెంకటేష్ ,సురేష్, ఏపీ బాల, ఆర్వి రమేష్, అల్లా బాషా ,ప్రమీలమ్మ, బాబు ,మహేంద్ర, శీను, అఖిల ,పార్వతి, హరిత ఇల్లు లేని పేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్విమ్స్ వార్షికోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి) తదితరులు కూడా పాల్గొన్నారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమకే తలమానికంగా లక్షలాది మంది ప్రాణాలను కాపాడుతూ మెరుగైన వైద్యం అందిస్తున్న స్విమ్స్ 31వ వార్షిక దినోత్సవం సందర్భంగా వైద్యులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకే రోజు 3 రకాల కీలకమైన ట్రాన్స్ ప్లాంటేషన్లు చేయడం దేశంలో ఎక్కడ జరగలేదని ఈ ఘనత స్విమ్స్ కు మాత్రం దక్కిందన్నారు. ఎక్కువ డబ్బు ఆర్జించే నైపుణ్యం, శక్తి ఉన్నప్పటికి శ్రీవారి సంస్థలో పనిచేసి ప్రజల సేవలో తరించాలన్న గొప్ప ఆలోచనతో స్విమ్స్ వైద్యులు పనిచేస్తున్నారన్నారు. వారి స్ఫూర్తితో వైద్య విద్యార్థులు డబ్బు ప్రధానం కాకుండా పేదలకు సేవలందించేందుకు తమ భవిష్యత్తును అంకితం చేయాలని పిలుపునిచ్చారు. అద్భుతమైన వైద్యులు ఇక్కడ ఉన్నారని, వారికి సాంకేతిక సహకారం లేకుంటే ఫలితం ఉండదని అందుకే తాను టి.టి.డి. చైర్మన్ అయిన తరువాత రూ. 500 కోట్లను స్విమ్స్ అభివృద్ధికే మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా టి.టి.డి. చైర్మన్ గా వున్నప్పుడు స్విమ్స్ టి.టి.డి. పరిధిలోనిది కాకపోయినప్పటికీ మన ఆసుపత్రిగా ఎక్కువ నిధులు ఇచ్చిన సంగతి గుర్తుచేశారు. స్విమ్స్ ను దేశంలోనే అత్యుత్తమ వైద్య విజ్ఞాన సంస్థగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తోడ్పాటుతో స్విమ్స్ నిర్వహణ బాధ్యతలను పూర్తిగా టిటిడి తీసుకోవాలని చెప్పారు.స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ... గత మూడు దశాబ్దాలలో స్విమ్స్ ఎంతో పురోగతి సాధించిందని, ముఖ్యంగా టి.టి.డి ఆధీనంలోకి వెళ్ళిన తరువాత అనూహ్యమైన అభివృద్ధిని సాధించిందన్నారు. త్రిపుల్ ప్లాంటేషన్ నిర్వహించడం స్విమ్స్ ఘనతగా పేర్కొన్నారు. అలాగే కార్డియాలజీ విభాగంలో 1000 పైగా ప్రొసిజర్స్ జరిగాయని, లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మరో 2 నెలలో శ్రీ బయోను అందుబాటులోకి తెస్తామన్నారు. పరిశోధన రంగంలో ఎంతో ప్రగతి సాధిస్తుందన్నారు. ఐఐటి, ఐసర్ తిరుపతిలోని అన్ని యూనివర్శిటీలతో ఎం.ఓ.యులను కుదుర్చుకొన్నట్లు చెప్పారు.వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన విద్యా సాంస్కృతిక, సాహిత్య, క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరిపీ ప్రిన్సిపాల్ డా.మాధవి , నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా? సుధారాణి, డా.వనజాక్షమ్మ, డా.మధుబాబు, డా.పి.వి.జి.కె.శర్మ, డా.ఉమామహేశ్వరి, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

"స్పందన" అర్జీలు స్వీకరించిన అదనపు కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "స్పందన" కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటా మన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో అదన పు కమిషనర్ తో పాటు సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక పాల్గొని అర్జీలను స్వీకరించారు. సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్ కు 4, స్పందనకు 24 సమస్యలపై ఫిర్యాదులు రాగా, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. వాటిలో ఎయిర్ బైపాస్ రోడ్డులో రోబొటిక్ హోటల్ వద్ద రోడ్డును ఆక్రమిం చారని, ఎన్.జి.ఓ కాలనీలో నివాస గృహాన్ని కమర్షియల్ గా మార్చేయడం వలన లైటింగ్, సౌండ్ పొల్యూషన్, పార్కింగ్ సమస్య అని, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ముస్లింల శ్మశానంలో షెడ్లను నిర్మించాలని, కాలువలు శుభ్రం చేయాలనే సమస్యలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు లోకేశ్వర వర్మ, సేతుమాధవ్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, ప్లానింగ్ అధికార్లు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, మహేష్, సుబ్బ రాయుడు, మేనేజర్ చిట్టిబాబు, సూపరింటెండ్లు పి.రవి, గాలి సుధాకర్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమాజ సేవకులకు పురస్కారాలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నవ సమాజ ఫెడరేషన్ 13 వ వార్షికోత్సవ వేడుకలను వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు నీరుగట్టు నగేష్ ఆధ్వర్యంలో ఎస్.వి.యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా పద్మావతి మహిళా యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ మమత,పద్మావతి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణమ్మ,కస్తూర్బ గాంధీ ట్రస్ట్ చైర్మన్ పి సి రాయల్ చదలవాడ సుచరిత, జ్యోతి ప్రకాష్, మల్లీశ్వరి దాసాజీ, వెంకట చలపతి, కామన్ మెన్ ప్రొటెక్షన్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కోడివాక చెందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లో 13వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో ప్రముఖులు 13 మందికి అవార్డులను ప్రధానం చేశారు. అవార్డులు తీసుకున్న వారిలో ప్రముఖులు ప్రొఫెసర్ బి వి మురళీధర్ కి రాజనీతి ఆచార్య రత్న అవార్డు, ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ చైర్మన్ వై ప్రవీణ్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు 100 పైగా బహుకరించినందుకుగాను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదర్శ రత్న అవార్డు, విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్ విశ్వనాథ్ రెడ్డి కి విద్యా రత్న అవార్డు,డాక్టర్(చిన్ని రాయల్) కి సేవా రత్న అవార్డు, .ఉత్తమ విద్యార్థుల కు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు విజయ్ ఉత్తరాది మిమిక్రీ అలరింప జేసింది. ఈ కార్యక్రమంలో యన్.ఎస్ ఎఫ్ నేతలు నందిని ,యం. రమేష్,కిరణ్ కుమార్ రెడ్డి,నీల విజయ భాస్కర్,జయచంద్ర,నాగార్జున ,రాజేష్ రాయల్,సి. వై.ఎస్.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు జగదీష్,యన్.వి. యూనివర్సిటీ జేపీసీ చైర్మన్ బి.మురళి కృష్ణ ,భరత్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మీ తొలి ఓటు సమర్ధతకు అబివృద్ధికి వేస్తారా ..లేక అవినీతికి అసమర్ధతకు వేస్తారా ఆలోచించండి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెంలో మై ఫస్ట్ ఓటు ఫర్ డెవలప్ విజనరి సీబీఎన్ కార్యక్రమంలో తొలి ఓటర్లు యువతకు రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి రవినాయుడు పిలుపు వరదయ్యపాలెంలో సోమవారం తెలుగు యువత ఆధ్వర్యంలో మై ఫస్ట్ ఓటు ఫర్ సీబీఎన్ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, చంద్రబాబు పాలనలో ఎన్నో పరిశ్రమలు యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే.. తుగ్లక్ పాలనతో పరిశ్రమలను తరిమేస్తూ.. హామీలను తుంగలో తొక్కి అన్నీ వర్గాలని మోసం చేసి నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు బలి తీసుకున్న రాక్షసుడు జగనాసురుడుని రానున్న ఎన్నికల్లో ఓటు తో తరిమి కొట్టాలని కోరారు.తిరుపతి పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు హేమంత్, సత్యవేడు కాన్స్టెన్సీ యువత అధ్యక్షుడు లక్ష్మీపతి రాజుతిరుపతి పార్లమెంట్ యూత్ అధికార ప్రతినిధి నూతలపాటి హరిప్రసాద్ యూనిట్ ఇంచార్జ్ కుమార్ ,వరదయ్యపాలెం మండల్ యూత్ సెక్రటరీ ఎన్టీఆర్ వెంకయ్య నెలవాయి ఎంపీటీసీమనోహర్‌నాయుడు తలారిపెట్టు ఎంపీటీసీ చలపతి పాల్గొన్నారు.

ఆలయానికి హర్షిత్ రెడ్డి విరాళం

శ్రీ మాతమ్మ ఆలయానికి లక్ష రూపాయలు విరాళం అందించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలం, పెద్దరామపురం గ్రామ పంచాయతీ యనమల వారి పల్లి గ్రామం నందు వెలసిన మాతమ్మ గుడికి చంద్రగిరి శాసనసభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి లక్ష రూపాయల విరాళం అందించారు. సోమవారం మాతమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది .ఈ కుంభాభిషేకంలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, శ్రీ మాతమ్మ కుంభాభిషేకానికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు, ఆ తర్వాత గ్రామ పెద్దలు, ఆలయ సభ్యులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని సన్మానించారు., ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబు రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మునీశ్వర్ రెడ్డి వైకాపాడివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, కపిలేశ్వర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, నాయకులు జయచంద్ర రెడ్డి, వేణు రెడ్డి, రాయలసీమ మోహన్, హరీష్, జయదేవ, శీను, చరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నా ఆశీర్వదించండి

విశాలాంధ్ర - తిరుపతి : అన్న ఆశీర్వదించండి సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతో టి.రాజేష్ తెలియజేశారు. సోమవారం జిల్లా పర్యటన వచ్చిన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నూక తోటి రాజేష్, అన్న మీ సహాయ సహకారాలు ఉండాలని, మీ రు ఎంతో నమ్మకముతో తనపై సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించడం జరిగిందని . మీ రుణము ఎప్పటికీ తీర్చుకోలేనిదని వివరించారు. అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసి వైయస్సార్.పార్టీ జెండాను ఎగురవేసేందుకు తన శ్రేయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. పార్టీ నాయకు లు, కార్యకర్తలు సైనికులుగా పనిచేస్తామని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాజంపేట ఎంపీ. మిథున్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి. రామచంద్రారెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని అందర్నీ కలుపుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలియజేశారు.

సీఎంకు పుష్పగుచ్చం అందించిన ధనంజయ రెడ్డి

విశాలాంధ్ర - కార్వేటి నగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కార్వేటినగరం మండలం వైసీపీ జిల్లా కోశాధికారి పుత్తూరు ధనంజయ రెడ్డి సోమవారం శాంతిపురం ఎలిఫ్యాడ్ వద్ద పుష్పగుచ్చం అందించిశుభాకాంక్షలు తెలియజేశారు.

ఆక్రమణదారుల నుంచి ఇంటి స్థలాలు కాపాడండి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాజీవ్ నగర్ లో ఆక్రమణదారుల నుంచి తమ ఇళ్ల స్థలాలు కాపాడాలని గిరిజనులు విజ్ఞప్తి చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రొడ్డా గోపి ఆధ్వర్యంలో సోమవారం వారు తహసీల్దారు జనార్ధనరాజుకు వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకాళహస్తి మండలం ఈశ్వరయ్యకా లనీకి చెందిన తమకు గతంలో ప్రభుత్వం రాజీవ్ నగర్ ఇళ్ల స్థలాలు కేటాయించి ందన్నారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో అక్కడ ఇళ్లు నిర్మించుకోలేక పోయామన్నారు. అయితే ప్రస్తుతం శ్రీకాళహస్తి పట్టణం కైలాసగిరి కాలనీకి చెందిన ఓ అధికార పార్టీ నేత తమ స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని వారు ఆరోపించారు. ఆయన పేదల స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేయడంతో పాటు ఇతరులకు విక్రయిస్తున్నారన్నారు. అధికారులు జోక్యం చేసుకుని గిరిజనులైన తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ముక్కంటి ఆలయానికి రావణాసుర వాహనం వితరణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి సోమవారం శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు చెందిన ధర్మయ్య, హైదరాబాదుకు చెందిన జ్యోతి అనే భక్తులు రావణాసుర వాహనం వితరణ చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ రావణాసుర వాహనం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తెలుగుదేశం పార్టీకి ఓటు వేయండి : బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర -తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వి గెలిపించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం పిల్లమేడు, దయనేడులో సోమవారం ఆమె పర్యటించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తీరాలంటే తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. అదేవిధంగా టీడీపీ మినీ మేనిఫెస్టో గురించి ఆమె వివరించారు. శ్రీకాళహస్తిలో తన భర్త వెంకటసుధీర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, క్లస్టర్ ఇన్ ఛార్జి గాలి చలపతి నాయుడు, జడ్పీటీసీ అర్చనాదేవి, మునిరాజా నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, బాలకృష్ణ, చంద్రశేఖర్, వెంకటసుబ్బయ్య, కృషయ్య, శ్రీనివాసులు, సురేష్, బాలకృష్ణ, ధనుంజయులు, గోపాల్, గోవర్ధన్, రామయ్య, మణి, బూత్ ఇంచార్జి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు బహుకరణ

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం అమృత్ భారత్ పథకం ద్వారా 41వేల కోట్లు రూపాయిలతో ఖర్చుతో 1500 సబ్వే బ్రిడ్జిలు (అండర్ పాస్ బ్రిడ్జిలు) ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ రైల్వే గేట్లు వద్ద తరచుగా జరుగుతున్న రైల్వే ప్రమాదాలను అరికట్టడానికి ఈ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీలతో అతివేగంగా నడిచే రైలు వస్తున్నాయి. గంటకి వందల కిలోమీటర్లు పరుగులు తీసే రైళ్లు వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందుగా అండర్ పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసినట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సుళ్లూరుపేట నుండి ఓడూరు వరకు 17 బ్రిడ్జిలను ప్రారంభించినట్లు సదరన్ రైల్వే శాఖ అధికారులు ప్రకటించారు. దొరవారిసత్రం రైల్వే బ్రిడ్జి వద్ద ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దొర సత్రం బిసి గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికలు, ఏ కోలు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు మెమొంటోళు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జె తిరుమల్ రావు, కమర్షియల్ సూపర్ వైజర్ శేషయ్య, పలు శాఖ అధికారులు ఉన్నారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజక వర్గంలో హంద్రీ నీవా జలాల విడుదల సందర్భంగా సోమవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు.ఆయనతో పాటు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి,చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే లు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బియ్యపు మధుసూధన రెడ్డి,అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి, తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ , తిరుపతి ఎస్పీ మలిక గర్గ్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ. భారతి, రిజిస్ట్రార్ ప్రొ. రజని, తిరుపతి పార్లమెంట్ సభ్యులు యం. గురుమూర్తి, ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ సమన్వయ కర్త నేదురుమల్లి రాం కుమార్ తదితరులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి చిత్తూరు జిల్లా పర్యటనకు బయల్దేరి వెళ్ళారు. చిత్తూరు జిల్లా పర్యటన అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు . చిత్తూరు జిల్లా పర్యటన అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు లభించింది. ముఖ్యమంత్రి మధ్యాహ్నం 3.52 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని 04.09 గం.ల కు గన్నవరం విమానాశ్రయానికి తిరుగు ప్రయాణమయ్యారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి, అంబటి రాంబాబు తిరుగు ప్రయాణమయ్యారు.

సీఎం జగన్ సభకు వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుప్పం సభ ను విజయవంతం చేసేందుకు కత్తెర పల్లె పంచాయతీ నుండి చంద్రగిరి పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో ఓయ్ చెప్పు నాయకులు బయలుదేరి వెళ్లారు. అదేవిధంగా కొల్లాగుంట గ్రామపంచాయతీ నుండి మాజీ సర్పంచ్ మునికృష్ణ, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కుప్పానికి బయలుదేరి వెళ్లారు. అదేవిధంగా సి డి కండి గా గ్రామంలో ఆకుల గోపి ఆధ్వర్యంలో కార్యకర్తలు వెళ్లారు. ఉదయం 6 గంటలకే కార్వేటి నగరం ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, అమ్మపల్లి సర్పంచ్ ధన శేఖర్ వర్మ మండల కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 24 లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోస్యం చెప్పారు.

ఏప్రిల్ ఒకటి నుంచి సీఎన్జీ గ్యాస్ ధర తగ్గింపు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి పిఎన్జి, సిఎన్జి గ్యాస్ ధరలను తగ్గిస్తున్నట్లు ఏజి అండ్ పి ప్రథామ్ సంస్థ ఎండి అఖిలేష్ గుప్తా తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సహజ వాయుపై వదలపు విలువ ఆధారిత పన్ను (వ్యాట్) తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడంతో, తమ సంస్థ కూడా ధరను తగ్గిస్తుందన్నారు. కిలో గ్యాస్ కు 14 రూపాయలు చొప్పున ధర తగ్గిస్తున్నట్టు వెల్లడించారు. తగ్గింపులను ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలులోకి తీసుకొస్తామని, గ్యాస్ వినియోగదారులకు ఇది ఎంతో మేలు చేస్తుందని వెల్లడించారు.

మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం ప్రారంభం

- ముఖ్య అతిథిగా టీటీడీ చైర్మన్ భూమన హాజరు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ మెన్స్ హాస్టల్ భవనాన్ని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత 5 దశాబ్దాలకు పైగా ఎందరో పేద విద్యార్థులను డాక్టర్లుగా చేసిన ఘనత కలిగిన ఈ మెడికల్ కాలేజీలో ప్రభుత్వం నుంచి, టీటీడీ నుంచి చేయాల్సిన అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా ఎందరో మన వైద్య విద్యార్థులను విదేశాల్లో స్థిరపడేలా చేసి తిరుపతి ఖ్యాతిని ఇనుమడింప జేసిన ఎస్వీ మెడికల్ కాలేజీకి ఎంతో చేస్తున్నామని కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలో వైద్య విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని వారివారి ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అప్పుడే ఈ కాలేజీకి, మీరు పుట్టిన ఊరికి గుర్తింపు వస్తుందన్నారు. ఆ దిశగా ప్రతి విద్యార్థి నడుచుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్ర మంలో పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గురుమూర్తి, నగర మేయర్డాక్టర్శిరీష,కార్పొరేటర్రామస్వామి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యువతిపై దాడి - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

విశాలాంధ్ర - తడ : తడ మండల పరిధిలోని వెనాడు పంచాయతీ మూల గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన యువకుడు దాడి చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది తడ ఏఎస్ఐ శ్రీ కుమార్ రెడ్డి సమాచారం మేరకు మూల గ్రామానికి చెందిన దీపిక అనే యువతి తన బంధువుల పెళ్లి కి ఆనంతరం జరిగే విందుకు ఆదివారం వెళ్ళగా అదే గ్రామానికి చెందిన మధు అనే యువకుడు విందు జరిగే సమయం లో పెళ్లికి రాకుండా విందు లో తినేందుకు వచ్చావా అని హేళన చేశాడని దాంతో ఆ యువతి అక్కడ నుండి తన ఇంటికి వచ్చేసిందని సోమవారం ఉదయం సూళ్లూరుపేటకు వెళ్లేందుకు మూల బస్టాండ్ వద్ద నిలబడి ఉండగా మధు దీపికను పెళ్లికి రాకుండా విందుకు తినేందుకు వచ్చావా అని మరో సారి హేళన చేశాడని దాంతో దీపిక మా కుటుంబ విషయాలు నీ కెందుకు అని అడగడం తో మధు దీపికను జుట్టు పట్టుకుని దాడి చేశాడని అనంతరం కర్ర తీసుకొని చంపేస్తానంటూ బెదిరించాడని యువతి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

శెట్టిపల్లి భూముల్లో కార్మికులు ఇల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించాలి :సిపిఐ

విశాలాంధ్ర - తిరుపతి : శెట్టిపల్లి భూములలో ప్లాట్లు కొనుగోలు చేసిన కార్మికులు మరీ ముఖ్యంగా హమాలీ కార్మికులు రైతుల వద్ద నుండి భూములు కొనుగోలు చేసి ప్లాట్లు వేసుకున్న తరువాత ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు ఆపివేయడం చాలా దుర్మార్గమని ఆరు ఏడు సంవత్సరాలు గడుస్తున్న సమస్యను పరిష్కరించడంలో అధికారులు పాలకులు విఫలం చెందారని హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి రవి సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథము లు అన్నారు.ఈరోజు సోమవారం ఉదయం 12 గంటల ప్రాంతంలో తిరుపతి ఆర్డిఓ గారికి శెట్టిపల్లి భూముల్లో సర్వే నెంబరు 401 లో రైతుల వద్ద నుండి భూములు కొనుగోలు చేసి ప్లాట్ వేసుకుని అప్పు సప్పు చేసి కొనుగోలు చేసుకున్న హమాలీ కార్మికులకు ఆ సర్వే నెంబర్ల లో ఇల్లు కట్టుకోవడానికి కాపురాలు ఉండడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.కనుక ఇకనైనా ఆ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసుకున్నా పేద రైతులకు కార్మికులకు మరీ ముఖ్యంగా హమాలీ కార్మికులకు వడ్డీలు క ట్టుకోలేకుండా బాడుగ ఇళ్లలో బాడుగలు క ట్టుకోలేకుండా శెట్టిపల్లి భూముల్లో ప్లాటుకొని ఇల్లు కట్టుకుని కాపురాలు ఉందామని కొనుగోలు చేసుకున్న ఆ భూముల్లో ఇల్లు కట్టుకోవడానికి కాపురాలు ఉండడానికి అధికారులు అవకాశం సంవత్సరాలు గడుస్తున్న సమస్యను పరిష్కరించడంలో అధికారులకు చిత్తశుద్ధి లేదని పేదల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు చొరవ పెరగాలని ఇప్పటికైనా ఆ ప్లాట్ లలో ఇల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించాలని లేని పక్షంలో ప్లాట్లు కొనుగోలు చేసిన లబ్ధిదారులందరినీ సమీకరించి అక్కడ ఇళ్ల నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి బాబు రమణ నాగరాజు సేందిల్ అమర శివ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు చెల్లించాలి

గుర్తింపు కార్డులు ఇవ్వాలి: ఏఐటీయుసి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలో 28 పంచాయితీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు 24 నెలల పెండింగ్ జీతాలను వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అంబాకం చిన్ని రాజ్ డిమాండ్ చేశారు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎదుట సోమవారం ఏ ఐ టి యు సి వారి ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పారిశుద్ధ్యం ఆరోగ్యం పరిరక్షించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకంలో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ పంచాయతీ కార్మికులకు 24 నెలల జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు, పంచాయతీ రాజ్ కమిషనర్ జిల్లా డిపిఓలు 15వ ఆర్థిక సంఘం నిధులలో పంచాయతీల్లో స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. మీరు వెళ్లి కలవండని చెబుతున్న క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని చిన్నిరాజు ఆవేదన వ్యక్తం చేశారు 24 నెలలు జీతాలు ఇవ్వాల్సి ఉంటే ఒక నెలకి ఇస్తామని పంచాయతీ కార్మికులు చెప్పడం విడ్డూరమని కనీసం 10 నెలల జీతాలు అయినా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, స్వచ్ఛభారత్ కార్మికులకు అరువేల నుండి పదివేల రూపాయలు పెంచుతూ జీవో 680 విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్న అమలుకు నోచుకోలేదన్నారు ,కార్మికులకు పని భద్రత ఈఎస్ఐ, పిఎఫ్, కల్పించాలని డిమాండ్ చేశారు కార్మికులపై రాజకీయ వేధింపులు మానుకోవాలని సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన అమలు చేయడం లేదని, కార్మికులకు మాస్కులు బ్లౌజులు శానిటైజర్లు మరియు యూనిఫామ్ ఇవ్వాలని ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికుల సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు అన్నాదొరై ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చంద్రబాబు స్వచ్ఛభారత్ కార్మికుల సంఘం నాయకులు గంగయ్య రాజా తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో 100 ఎకరాలు చెరువు మిస్సింగ్ పై ఫిర్యాదు

చెరువు ఎక్కడున్నావ్.. అంటూ ర్యాలీ

అన్యాక్రాంతమైన చెరువు రక్షణ కోసం వినూత్న కార్యక్రమం

48 గంటలు డెడ్ లైన్ విధించిన రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంటలో సుమారు 100 ఎకరాల చెరువు మిస్స్ అయిందని వెతికి పెట్టాలంటూ రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ వినూత్న కార్యక్రమం నిర్వహించారు.సోమవారం ఈఎస్ఐ హాస్పిటల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు చెరువు చెరువు ఎక్కడున్నావ్.. చెరువు మిస్సింగ్ అంటూ ప్లకార్డులు చేతపట్టుకొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సుందరీకరణ పేరుతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 100 కోట్లు తుడా నిధులు ఆ చెరువులో పోశారని ఆరోపించారు.చెరువు స్వరూపం పూర్తిగా మారిపోయింది.పేరూరు చెరువు,స్వర్ణముఖి నుంచి కాలువలు ద్వారా తుమ్మలగుంట చెరువుకు నీళ్లు వచ్చేవని అన్నారు.ఈ నీటితో తుమ్మలగుంట పరిసర ప్రాంతాల్లో 180 ఎకరాల ఆయకట్టుతో పొలాలు పచ్చగా,గ్రామాలు పుష్కలంగా ఉండేవన్నారు.ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోయి తాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వరదలు వస్తే ఆ నీరంతా తిరుపతిని ముంచెత్తుతుందని అన్న ఆయన గతంలో పడ్డ ఇబ్బందులను గుర్తుచేశారు.మొన్ననే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చర్యలు తీసుకోవాలని సూచించిందని చెప్పారు.కనుమరుగైన చెరువును వెతికిపెట్టమని పోలీసులను,అన్యాక్రాంతం పై చర్యలు తీసుకోవాలని అర్జీనోను కోరామన్నారు.తుమ్మలగుంట చెరువును కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్దంగా ఉన్నానని చెప్పారు.సంబంధిత అధికారులు 48 గంటల్లో స్పందించాలని కోరారు.లేని పక్షంలో మరో ఉద్యమాన్ని ప్రారంభిస్తానని హెచ్చరించారు.

ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ముందుకెళ్లాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థ లోశ్రీ లక్ష్మీనరసింహ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీనియర్ సాఫ్ట్వేర్ డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాలు ఎంచుకొని విద్యను పొందాలని సూచించారు. ఉన్నతంగా ఎదగాలంటే ఒకే ఒక ఆయుధం శ్రమ లక్ష్యాలు చేరేందుకు శ్రమ ఆయుధంగా ఎంచుకోవాలని కళాశాల డైరెక్టర్లు అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని పిలుపుని చ్చారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి కళాశాలకు 100% వచ్చేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, దిలీప్ కుమార్, వెంకటేష్, పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలలో తప్పిపోయిన పిల్లల అప్పగింత

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో తప్పిపోయిన ఇద్దరు పిల్లలను సోమవారం తిరుమల టూ టౌన్ పోలీసులు వారి తల్లిదండ్రులకు అప్పగించారు. సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఏఎన్ సి సెంటర్ లో ఇద్దరు పిల్లల్ని గుర్తించి పేరెంట్స్ కు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.నల్గొండకు చెందిన నారాయణ, మణి అనే ఇద్దరు పిల్లలు ఇంటి నుంచి వచ్చినట్లు గుర్తించామన్నారు. పరీక్షల్లో మార్కులు తక్కువ రావడంతో ఇంట్లో మందలించగా పారిపోయి వచ్చేసినట్లు పిల్లల తల్లిదండ్రులు తెలిపారు.

మార్కుల కన్న సబ్జెక్టు తెలుసుకోవాలన్న తపన విద్యార్థులలో ఉండాలి

బాబు జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో సీఐ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: మార్కుల కన్న సబ్జెక్టు తెలుసుకోవాలన్న తపన ప్రతి విద్యార్థిలో ఉండాలని సత్యవేడు సర్కుల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి చెప్పారు.సోమవారం స్థానిక దాసుడిగ్రీ కళాశాల ప్రాంగణంలో బాబు జూనియర్ కళాశాల 14వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల కరస్పాండెంట్ వరంధాం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి లుగా ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి,ఎంఈఓ 2 ఉష, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వారి లక్ష్యం సాధించడానికి ఇష్టపడి చదవాలన్నారు. ఇందు గాను ప్రతిరోజు అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు అభ్యసించాలన్నారు.తొలి 25 ఏళ్లలో క్రమశిక్షణ, పట్టుదల, సాధన ద్వారా ఉన్నత శిఖరాలకు బాటలు వేసే వారిని తదుపరి 75 ఏండ్లు పాటు సమాజం గుర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యా ర్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు.ప్రతి రంగం లోనూ ఉత్సాహంగా పాల్గొనే వారికి విజయ అవకాశాలకు తిరుగుండదు అన్నారు.ఇందుకుగాను నిరంతర సాధన, ఆత్మవిశ్వా సంతో ముందుకు వెళ్లడం ద్వారా నేడు సమాజంలో ఎదుర వుతున్న పలు సవాళ్లను కూడా అధికమించే అవకాశాలు ఉంటుందన్నారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మనూన్యత ఉండకూడదు అన్నారు. ఉన్నత స్థానంలోకి ఎదగాలన్న ఉద్దేశంతో తమ పిల్లలను తల్లిదం డ్రులు చదివిస్తారని,అయితే వారి కలలను వమ్ము చేయకుండా చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ విద్య కీలకమన్నారు.విభిన్న వృత్తుల కోర్సు లకు సంబంధించిన ప్రవేశానికి ఇంటర్మీడియట్ పునాది అన్నారు. ప్రతి విద్యార్థి కూడా వారి విద్యాభ్యాస కాలంలో ప్రణాళికా బద్ధంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించు కోవాలన్నారు.ఇందుకోసం దృఢ సంకల్పం, నీతియుక్తమైన మార్గంలో ప్రయాణించాల్సిన అవసరాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. తదనంతరం క్రికెట్, కోకో,వాలీబాల్, కబడ్డీ,టెన్ని స్కాయిన్ తదితర క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులు వందమందికి సీఐ దివాకర్ రెడ్డి,ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు మెడల్స్,విన్నర్స్ కప్పులను ప్రధానం చేశారు.వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహి ంచిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకటుకున్నాయి.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకుడు రాబర్ట్, కళాశాల అధ్యా పకులు బాలసుబ్రమణ్యం, పలని,ప్రసన్న కుమార్, ఆయిల్, సూర్య, భానుప్రియ, ప్రత్యూష్మ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధే లక్ష్యం

దోర్నకంబాలలో హర్షిత్ రెడ్డికి సాదర స్వాగతం.

మోహిత్ అన్నయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర - చంద్రగిరి: జగనన్న పాలనలో పేద ప్రజల అభివృద్ధి .. సంక్షేమమే అంజెండాగా పెట్టుకుని ప్రతి ఇంటింకి జగనన్న సంక్షేమ ఫలాలు గత ఐదేళ్లలో ఏ ప్రభుత్వం అందించలేని విధంగా తమ కుటుంబాలను ఆదుకున్నారు. ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలు అకౌంట్లలో వేశారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాకు ఎనలేని సేవలు అందించారు అందుకే చెవిరెడ్డి కుటుంబాన్ని ఆదరించి రుణం తీర్చుకుంటామని దోర్నకంబాల ప్రజలు స్పష్టం చేశారు. చంద్రగిరి మండలం దోర్నకంబాల గ్రామ పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంను చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికి, గ్రామస్తులు పూల వర్షం కురిపించారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి కుటుంబం నుంచి ఎమ్మెల్యేగా మోహిత్ రెడ్డి చెవిరెడ్డి పోటీ చేస్తారని, తప్పకుండా ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో ఇతర పార్టీల నేతలు చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడా కనపడకపోయినా నియోజక వర్గ ప్రజలే తన కుటుంబం అంటూ ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదుకున్నారని తెలిపారు. ఆనందయ్య మందు, మాస్కులు, శానిటైజర్లు, కూరగాయలు, సి విటమిన్ టాబ్లెట్లు, నిత్యవసర వస్తువులు ప్రతి ఇంటికి అందజేశామని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రజలకు వివరించారు. చెవిరెడ్డి కుటుంబం ప్రజలకు చేసిన సేవలకు మా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 10 కోట్లుతో దోర్నకంబాల సమగ్ర అభివృద్ధి.చంద్రగిరి మండలం దోర్నకంబాల పంచాయితీ పరిధిలో 10 కోట్లుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. సీసీ రోడ్లు, మరుగు కాలవలు, జగనన్న ఇల్లు నిర్మాణం, సచివాలయ భవనం, హెల్త్ సెంటర్, రైతు భరోసా కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం 50లక్షల వ్యయంతో చంద్రగిరి – దోర్నకంబాల రహదారి మరమత్తులు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే చంద్రగిరిలో మోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పసల నాగరాజు, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ గౌతమి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సొసైటీ ఉద్యోగులకూ బ్రహ్మోత్సవ బహుమానం ఇవ్వాలి

- టీటీడీ చైర్మన్ తక్షణం స్పందించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు డిమాండ్

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నేతృత్వంలోని బోర్డు టీటీడీలోని సొసైటీ ఉద్యోగులకు కూడా బ్రహ్మోత్సవ బహుమానం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాజా టీటీడీ బోర్డు మీటింగ్ లో కాంట్రాక్ట్ / సొసైటీ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం తరహాలోనే బ్రహ్మోత్సవ బహుమానాన్ని కూడా అందరికీ వర్తింపజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులకు సేవలు అందించడంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులు నిర్వహిస్తున్న పాత్ర అనిర్వచనీయ మైనదని... వారికి అందిస్తున్న సౌకర్యాలు పరిమితమైనవని గుర్తు చేశారు. వాస్తవంగా ముఖ్యమంత్రి రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ అమలు కాలేదని, గత పాలకమండలి చైర్మెన్లకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి వారి గోడు విని తన పరిధిలో కొన్ని సౌకర్యాలు కల్పించడానికి చేసిన కృషిని అభినంది స్తున్నట్టు మురళి తెలిపారు. టీటీడీలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడానికి తగినన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.టీటీడీ పరిధిలో ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తూ తీవ్ర వివక్షకు గురవుతున్న వేలాది మంది కార్మికులకు టీటీడీ పాలకమండలి వేతనాలు పెంచడం పట్ల కందారపు మురళి హర్షం వెలిబుచ్చారు. టీటీడీ చైర్మన్ భూమన కరు ణాకర్ రెడ్డికి తాము పలుమార్లు చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని సానుకూల నిర్ణయం చేసినందుకు కరుణాకర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అలాగే టిటిడి క్యాంటీన్లు పర్మినెంట్ ఉద్యోగులకే నన్న భావన తొలగించి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులకు కూడా భోజన వసతి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సీఎం జగన్ కు తిరుపతి ఎస్పీ స్వాగతం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: చిత్తూరు జిల్లా కుప్పం పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న సీఎం జగన్ మోహన్ రెడ్డికి తిరుపతి ఎస్పీ మల్లిక గార్గ్ స్వాగతం పలికారు. సీఎంకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం చెప్పారు. తిరుపతి, తిరుమలలో చేపట్టిన భద్రతా చర్యల గురించి ఆమె సీఎంకు వివరించారు. ముఖ్యంగా తిరుపతి భద్రతకు మరిన్ని చర్యల్లో భాగంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి సారథ్యంలో సిసి కెమెరాల ఏర్పాటు అంశాన్ని సీఎంకు చెప్పి అభినందనలు అందుకున్నారు.

పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నుల వితరణ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న తల్లి లేదు తండ్రి లేని పేద పిల్లలకు ఆంగ్ల ఉపాధ్యాయులు పివి ఈశ్వర్ ప్రసాద్ తండ్రి పివిఎస్ వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నిరుపేద పిల్లలకు 50 మందికి ఉచితంగా నోటు పుస్తకాలు పిల్లలు పెన్నులను అందించారు ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ సులోచన పిడిలు జయప్రకాష్ సదాశివం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ కు శైలజ రెడ్డి వినతి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ 2024 లో సీఎం అవ్వాలని, ప్రతిపక్షాలకు చుక్కలు చూపించాలని కోరుకుంటూ జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో సీఎం జగన్ కు మహిళా శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్ పర్సన్ శైలజ చరణ్ రెడ్డి విన్నవించారు. ఈ సందర్భంగా జగన్ కు రక్షా బంధన్ కంకణం కట్టారు. ఇందులో పూతలపట్టు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప కూడా ఉన్నారు.

ముఖ్యమంత్రిని కలసిన మిద్దెల హరి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సోమవారం ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి కలిశారు. కుప్పం పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ కు మిద్దెల హరి స్వాగతం పలికి దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకోసం హంద్రీనీవా జలాలు విడుదల చేసిన సీఎం

విశాలాంధ్ర- చిత్తూరు : హంద్రీనీవా జలాలను కుప్పం నియోజకవర్గ ప్రజలకు జల హారతులు ఇచ్చి పూజలు చేసిన అనంతరం సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హంద్రీనీవా జలాలను బటన్ నొక్కి విడుదల చేశారు కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన త్రాగు మరియు సాగునీటి కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చిరకాల వాంఛను నెరవేర్చారు నియోజవర్గంలోని సుమారు 110 చెరువుల ద్వారా 6,300 ఎకరాల ఆయుకట్టుకు సాగునీరు అందుతుంది అనంత వెంకటరెడ్డి హంద్రీ-నీవా సుజల స్రవంతిలో భాగంగా రూ. 560.29 కోట్ల వ్యయంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేశారు అనంతరం హంద్రీనీవా కాలువకు సంభందించిన స్టాల్స్ ను తిలకించేందుకు కాలువకు రూట్ మ్యాప్ లను ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి వివరించారు అనంతరం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అభివాదం చేసుకుంటూ శాంతిపురం మండల పరిధిలోని మఠం గ్రామం వద్ద బహిరంగ సభ కు వెళ్ళడానికి హెలికాప్టర్ వద్దకు చేరుకున్నారు కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, విద్యుత్ మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎంపీలు రెడ్డప్ప, మిథున్ రెడ్డి, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రహ్మణ్యం , మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి శన్మోహన్, జిల్లా ఎస్పీ జాషువా , ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పీటిసి నితిన్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, సర్పంచులు , ఆనందప్ప, సికిందర్, రాజగోపాల్, యశ్వంత్ రెడ్డి, ఎంపీటీసీలు తజమ్ముల్, కుందనందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

పోలవరం ప్రాజెక్టును కోల్డ్ స్టోరేజ్ లో పెట్టి

కుప్పంకు నీరు తేవడం సాధ్యమేనా

ముఖ్యమంత్రిపై ఫైర్ అయిన మాజీ మంత్రి అమర్ నాథ్ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : కుప్పం నియోజకవర్గంలో వైస్సార్సీపీ సమావేశంలో సోమవారం హంద్రీనీవా జలాల అంశంపై సిఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రసంగంలో అవాస్తవాలను ప్రజలకు చెప్పారని మీడియా సమావేశంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి టిడిపి పట్టణ కార్యాలయంలో వివరణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ...కుప్పంకు హంద్రీనీవా నీళ్లు తెస్తున్నట్లు సిఎం బూటకపు మాటలు చెబుతున్నారనీ వాపోయారు.టిడిపి పాలనలో 630 కి.మీ కాలువలు తవ్వి నీళ్లు తీసుకొచ్చాం అని గుర్తు చేశారు .ఈ ఐదేళ్ల వైకాపా పాలనలో 30 కి.మీ కాలువలు తవ్వేందుకు సమయం దొరకలేదా.? అని ఘాటుగా వ్యాఖ్యానించారు.రాయలసీమ ఎత్తిపోతల పథకం మీద ఊదరగొట్టారు, ఇపుడు ఆ ఊసే లేదనీ కుప్పంకు ఏదో చేస్తున్నట్లు పేపర్ ప్రకటనలు మినహా చేసిందేమీ లేదు అని విమర్శించారు.పోలవరం ప్రాజెక్టును కోల్డ్ స్టోరేజ్ లో పెట్టి కుప్పంకు నీరు తేవడం సాధ్యమేనా....అని ప్రశ్నించారు ఎన్నికల నోటిఫికేషన్ ముందు జిమ్మిక్కులు చేస్తున్నారు.జగన్మోసాల రెడ్డి ఫార్స్ బుకాయింపులను జనం నమ్మరు అని ఎద్దేవా చేశారు .పులివెందుల రైతులకు చంద్రబాబు సీఎంగా ఉండగా నీటిని అందించి పంటలను కాపాడింది నిజమా ! కాదా.. !ఇరిగేషన్ శాఖ మీద ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన లేదనీ అవగాహన లోపంతో అవాస్తవాలను జనం మీద రుద్దు తున్నారు తెలిపారు .రివర్స్ గేర్ లో సిఎం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు ప్రభుత్వాన్ని నడిపారు, ప్రజలు త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వనున్నారు.మాటతప్పి మడమతిప్పిన జగన్ మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై జగన్ కట్టుబడాలి మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్ మోహన్ రెడ్డి మద్య నిషేధం విషయంలో తన మాట తప్పాడని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి తెలిపారు .రాష్ట్రంలో మద్య నిషేధం చేయనిదే తాను ఓట్లు అడగనని జగన్మోహన్ రెడ్డి చేసిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. మద్యం రేట్లను 3 రెట్లు పెంచిన జగన్ రెడ్డి 57 నెలల నెలల పాలన లో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళాడన్నారు.నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారు అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారన్నారు.జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయయని తెలిపారు...వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో లక్షల సంఖ్యలో బెల్టు షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారన్నారు.మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదని అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారన్నారు.ఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు.

మొదటి ఓటు అభివృద్ధికి వేయండి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: కొత్తగా ఓటు హక్కును పొందిన యువత తమ మొదటి ఓటును నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వారికి వేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులోని స్వగృహంలో సోమవారం ఆయన కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులతో సమావేశం అయ్యారు. బొజ్జల పాలనకు, బియ్యపు పాలనకు మధ్య తేడాను యువతకు వివరించారు. అభివృద్ధి కావాలంటే బొజ్జలకు, అవినీతి కావాలంటే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఓటేయాలని సూచించారు. యువత, నియోజకవర్గ భవిష్యత్తు బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నేత రవినాయుడు, తిరుపతి పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కొట్టె హేమంత్ రాయల్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న

తిరుపతి శ్రీ రామకృష్ణ మఠం పీఠాధిపతులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు తిరుపతి శ్రీ రామకృష్ణ మఠం పీఠాధిపతులు అమృతానంద స్వామి అనంతరూపానంద స్వామీజీ బర్గేశానంద స్వామీజీ వారు వారి శిష్య బృందం అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వీరికి దక్షిణ గాలిగోపురం వద్ద దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం సభ్యులు దేవస్థాన సిబ్బంది వేద పండితులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన స్థానిక నేతలు

విశాలాంధ్ర- చిత్తూరు : హంద్రీ నీవా కాలువ నీటిని విడుదల చేయడానికి మండలానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కి రామకుప్పం పర్యటనలో ఘన స్వాగతం లభించింది సోమవారం ఉదయం11.05 నిమిషాలకు మండల పరిధిలోని రాజుపేట గ్రామం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకున్నారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్ర అటవీ, విద్యుత్ భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాజంపేట, చిత్తూరు పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి, ఎన్. రెడ్డప్ప, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రహ్మణ్యం, మరియు చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు వాసు మరియు స్థానిక నేతలు మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం జెడ్పీటీసీ నితిన్ మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి ఎంపీటీసీ లు తజమ్ముల్ పాషా కుందనందన్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, తదితరులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు.

అందలం కోసం చెవిరెడ్డి ఆరాటం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :వ్యాపారమే రాజకీయంగా.. తాయిలాలే పెట్టుబడిగా పెట్టి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గాన్ని, అభివృద్ధిని విస్మరించారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విమర్శలు గుప్పించారు. అక్రమ సంపాదనతో మరోసారి అందలం ఎక్కాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరాట పడుతున్నారని ఆరోపించారు. సోమవారం “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని”, “బాబూ ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు పంచాయితీలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రెండు సార్లు నమ్మకంతో ఓట్లు వేసిన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసింది ఏమి లేదని ఆరోపించారు. నాలుగు పదవులు అలంకరించిన ఎమ్మెల్యే నల్లధనంతో తన ఖజానా నిలుపుకుంటున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇచ్చిన హామీలు విస్మరించారని అన్నారు. రోడ్లు వేయడం, బ్రిడ్జిలు, కల్వర్టులు, వంతెనలు నిర్మించడం చిన్న తరహా పరిశ్రమలు తీసుకురావటం వంటి అంశాలను పూర్తిగా విస్మరించారన్నారు.

మహిళలు ఎక్కడ గౌరవింప బడితే అక్కడ వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి

నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్

విశాలాంధ్ర - గూడూరు : మహిళలు ఎక్కడ గౌరవింప బడితే అక్కడ వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, వైకాపా హయాంలో మహిళలు గౌరవింప బడ్డారని ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్ అన్నారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయనతో పాటు స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పాల్గొని ప్రసంగించారు. సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వారు పాలాభిషేకం చేశారు. వైఎస్సార్ నాలుగో విడత ఆసరాకు సంబంధించి ఐదు కోట్ల ఆరు లక్షల రూపాయల నగదు చెక్కును పొదుపు సంఘాలకు అతిథుల చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మరెక్కడా లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపు నిచ్చారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చారని ఆయన వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ నేను విన్నాను, నేను ఉన్నాను, నేను చేస్తాను అన్నట్లుగానే సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. అందుకు ముఖ్యమంత్రికి హేట్సాఫ్ చెబుతున్నామన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా పేదలకు అందాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ వాలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చెప్పిన విధంగా రుణమాఫీ చేశారన్నారు. ఆసరా కింద మహిళా గ్రూపులు వ్యాపారాభివృద్ధి చేసేందుకు నగదు అందజేస్తున్నారని,అందరూ కలిసి వ్యాపారాభివృద్ధిపై చర్చించి అందులో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని దేవసేనమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిరణ్ కుమార్, వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు చేవూరి విజయ మోహన్ రెడ్డి, మల్లు విజయ కుమార్ రెడ్డి, బాబు రెడ్డి, రాజారెడ్డి, సురేష్ రెడ్డి, సాయి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీసిఈలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర– తిరుపతి : స్థానిక కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన అల్యూమిని 2024 పేరుతో కళాశాల ఆవరణంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. 2007లో కళాశాల స్థాపించిన అప్పటినుండి ఇప్పటివరకు బీటెక్ ఇంజినీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడి, ఉపాధి రంగంలో సొంతంగా స్టార్ట్ అప్ ప్రారంభించి ,విదేశాలలో సైతం సమర్థవంతంగా ఉద్యోగాలు నిర్వహిస్తూ ఉన్నత చదువులు చదువుకొని అల్యూమిని మీట్ నాడు ఎంతో ఉత్సాహంగా తాము చదువుకున్న కళాశాలకు చేరుకొని తమ అనుభవాలను, సాధించిన మైలురాలను విద్యార్థులతో పంచుకొని విలువైన సూచనలు సలహాలు అందించారు. ప్రస్తుతం సాఫ్ట్వేర్ రంగం ఒడిదుడుకులతో నడుస్తున్నదని కావున నేటి విద్యార్థులు కృత్రిమ మేధ, డేటా సైన్స్ వంటి రంగాలలో మాత్రమే కాకుండా వివిధ అవకాశాలను తెలుసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వీరకేశ్వరరావు, విభాగాధిపతులు, అధ్యాపక బృందం, కన్వీనర్ డాక్టర్ఉపేంద్ర రాజు, కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇంచార్జ్ డీన్ డాక్టర్ మధురిమ తదితరులు తమ అమూల్యమైన సలహాలను అందించారు. కళాశాల రాష్ట్రంలోనే ప్రముఖ విద్యాసంస్థగా ఎదగడానికి పూర్వ విద్యార్థులు, వారు సాధించిన విజయాలు ప్రముఖ పాత్ర వహించాయని ప్రిన్సిపల్ తెలియజేశారు. కళాశాల చైర్మన్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రదీప్ అంబవరం ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తమకు చదువులు చెప్పిన అధ్యాపకులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

హాథీరాంజీ మఠం

తాత్కాలిక మహంతు గా ఓంప్రకాష్ దాస్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : శ్రీ స్వామి హాథీరాంజీ మఠం తాత్కాలిక మహంతు గా హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ధార్మిక పరిషత్ ఓం ప్రకాష్ దాస్ ను నియమించింది. ఈ మేరకు సోమవారం తిరుపతిలోని శ్రీ స్వామి హాథీరాంజీ మఠంలో మఠం ఫిట్ పర్సన్ కె.రమేష్ నాయుడు ఓం ప్రకాష్ దాస్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఫిట్ పర్సన్ కె. రమేష్ నాయుడు మాట్లాడుతూ హాథీరాంజీ మఠం ఆధ్వర్యంలో జరిగే ధార్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం తాత్కాలిక మహంతుగా ఓం ప్రకాష్ దాస్ ను నియమించిందన్నారు. 12 సంవత్సరాలుగా హాథీరాంజీ మఠం ఆలయాల్లో ఓం ప్రకాష్ దాస్ పనిచేస్తున్నారని, తిరుమల శ్రీవారికి ప్రతి రోజూ మఠం నుండి ఇచ్చే నవనీత హారతిని ఇచ్చేవారన్నారు. వీటన్నింటిని ప్రామాణికంగా తీసుకున్న రాష్ట్ర ధార్మిక పరిషత్ 8 మందిలో ఓం ప్రకాష్ దాస్ ను తాత్కాలిక మహంత్ గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. తాత్కాలిక మహంత్ ఓం ప్రకాష్ దాస్ మాట్లాడుతూ మఠం ఆధ్వర్యంలో జరిగే ధార్మిక కార్యక్రమాలను మరింతగా పెంపొందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మఠం ఏఈఓ శ్రీనివాసుల రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే ప్రారంభోత్సవాల్లో బీజేపీ నేతలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చంద్రగిరి – తిరుపతి రైల్వే స్టేషన్‌ల మధ్య వ్యవసాయ విశ్వవిద్యాలయం సమీపంలోని లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్ 100 ప్రారంభోత్సవంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం యాదవ్, మల్లకుప్పం శేఖర్, ముని సుబ్రహ్మణ్యం, మల్లారపు రవి ప్రసాద్, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, అజయ్ కుమార్, రామకృష్ణ, పి సి రాయల్ కూడా

మేకను చంపిన పులి

విశాలాంధ్ర–చౌడేపల్లి :మండలం లోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ కేతనపల్లి కి సమీపం లోగల తలమొడుగు అటవీ ప్రాంతం లో కేతనపల్లి కి చెందిన తన మేకలను మేతకోసం తలమొడుగు అటవీ ప్రాంతానికి మేతకు తోలుకొని వెళ్ళాడు. సాయంత్రం ఇంటి కి వస్తున్న మేకల మందపై పులిదాడి చేసింది. అంతలో మేకల మంద గుంపు చెదిరింది. మేకల కాపరి గట్టిగా కేకలు వేయగా ఒక మేకపై పడి గొంతుకొరికి చంపేసింది. అలాగే పొట్టబాగాన పూర్తిగా పేగులు బయటపడేటట్లు చేసింది. ఇప్పటి కే గాండ్లపల్లి లో రెండుమూడు ఆవులను,మేకలను, గొర్రెలను పొట్టన పెట్టుకుంది. అటవీ ప్రాంతానికి వెళ్ళాలంటే గ్రామస్తులు గజగజలాడుతున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

వ్యక్తి దారుణ హత్య

పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో హత్య

విశాలాంధ్ర - పాకాల : గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీస్ స్టేషన్ కు వెనకవైపు కూతవేటు దూరంలో హత్య జరగడం సంచలనం రేకెత్తిస్తోంది . ఈ హత్యకు సంబంధించి పాకాల సి . ఐ యమ్. రాజగోపాల్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పాకాల రైల్వే కళ్యాణ మండపం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురయ్యాడన్న సమాచారం మేరకు పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా సుమారు 30 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యి మరణించాడు. దుండగులు అతికిరాతకంగా బండరాయితో తలపై కొట్టి చంపేశారు. ఈ హత్య ఆదివారం రాత్రి జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ హత్యకు గల కారణాలు తెలియ రాలేదు. ఈ సంఘటనపై సిఐ రాజగోపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బిజెపిని ఆదరించి కోలా ఆనంద్‌ను గెలిపించండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రానున్నసార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆదరించి శ్రీకాళహస్తి నియోజకవర్గం తరపున పోటీ చేయనున్న కోలా ఆనంద్ని గెలిపించాలని శ్రీకాళహస్తి పట్టణంలో కుందేటి వారి వీధి నందు బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కేంద్రంలో బిజెపి పార్టీ అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో మరొక సారి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కోలా ఆనంద్‌కి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒకసారి బిజెపి పార్టీ కమలం గుర్తు పై ఓటు వెసి గెలిపించాలని, మోడీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి అమర్ నాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ సుబ్రహ్మణ్యం, ఓబిసి పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యాయులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గం నగరి రూరల్ మిట్టపాళెం గ్రామంలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టాలను తెలుసుకుని బాబు ష్యూరిటీ ,భవిష్యత్ గ్యారెంటీ గురించి గ్రామంలోని మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మిని మానిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి ఒక్కరికి ఏటా 15వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెలా 1500, అన్నదాతలకు ఏటా 20వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన, దీపం పథకం ద్వారా ఏటా మూడు సిలెండర్ల ను ఉచితం అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెదేపా గెలిపించాలని ఒకసారి నన్ను గెలిపించాండి ,నగరి నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తాను అని తెలిపారు ఈకార్యక్రమంలో పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చలో కుప్పం -పంచాయతీకి ఒక బస్సు

విశాలాంధ్ర–చౌడేపల్లి : మండలం నుండి కుప్పం ముఖ్యమంత్రి పర్యటనకు బయలుదేరిన బస్సులు. మండలం లోని 19 గ్రామపంచాయతీల నుండి ఒక్కొక్క బస్సు దాదాపు నలభై మందితో బయలు దేరినది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుప్పం పర్యటన లో భాగంగా శాంతిపురం మండలం లో హంద్రీ–నీవా కాలవల ద్వారా చెరువులను అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన సభకు తరలివెళ్ళారు. తరలివెళ్ళిన బస్సులకు చాలాల నందు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ విజయకుమారి,మండల యస్సి సెల్ అధ్యక్షుడు వరదన గోవిందయ్య ఆధ్వర్యం లో బయలుదేరి వెళ్లారు.

జిల్లా సిఈఓకు ఘన సన్మానం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని తహశీల్దార్ కార్యాలయం చిత్తూరు జిల్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి పి. గ్లోరియా ఆకస్మిక పర్యటన చేశారు. అలాగే పుంగనూరు నియోజకవర్గ ఈ. ఆర్.ఓ.గా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో మొదటి సారి సోమల పర్యటన కు రావడంతో ఆమె మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఈ. ఓ.ఆర్.డి.లక్ష్మిదే వి ,సీనియర్ క్లర్క్ సుధాకర్ సిబ్బంది పాండు లు మారుడ పూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు.

మల్లంగుంటలో చెవిరెడ్డి లక్ష్మికి ఆత్మీయ పలకరింపు

చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తామన్న స్థానికులు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి మల్లంగుంట వాసుల నుంచి ఆత్మీయ పలకరింపు లభించింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. గ్రామంలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను తెలిపేందుకు వచ్చిన ఆమెను స్థానిక ప్రజలు సాదరంగా స్వాగతం పలికారు.తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట పంచాయతీ పరిధిలో సోమవారం చెవిరెడ్డి లక్ష్మీ పర్యటించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. తండ్రికి తగ్గ తనయుడుగా జనం ముందుకు వచ్చిన తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా స్థానిక ప్రజల నుంచి సానుకూలత వ్యక్తమైంది. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయో వృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మాట ఇచ్చారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన మోహిత్ రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున తమకు మంచి జరుగుతుందని విశ్వసిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ని కలసిన పంచాయతీ సర్పంచ్

విశాలాంధ్ర-చౌడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,నవరత్నాల సృష్టికర్త,అభివృద్ధి ప్రదాత.మాటఇస్తే మడమ తిప్పనినేత ఐనటువంటి ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ పౌరుడైన జగన్మోహన్ రెడ్డిని చౌడేపల్లి ప్రథమ పౌరుడైన భరత్ వరుణ్ కలిశాడు. ఈ సందర్భంగా చౌడేపల్లి మండల అభివృద్ధి పైన సర్పంచ్ ముఖ్యమంత్రితో ముచ్చటించారు. అంతే కాకుండా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నిరంకుశంగా పార్టీకోసం పనిచేస్తామని,ఈ సారి 175 నియోజక వర్గాలలో మన పార్టీ జెండా ఎగరవేయ దానికి కృషిచేస్తామని భరత్ వరుణ్ ముఖ్యమంత్రికి తెలియజేశాడు.

సీఎంకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదర వీడ్కోలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చిత్తూరు జిల్లా పర్యటన అనంతరం రేణిగుంట విమానా శ్రయం చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదర వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏమ్ హీరో ఎలా ఉన్నావు.. అంటూ సీఎం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భుజం తట్టారు.. ఈ క్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వినమ్రంగా నమస్కరిస్తూ.. బాగున్నాను అన్న అంటూ తెలియజేశారు.

విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సనత్ నగర్లో నిర్మాణంలో ఉన్న ఇంటికి సున్నాలు వేస్తూ అధిక వోల్టేజ్ విద్యుత్ తీగలు తగిలి గూడూరు పెద్ద మసిదువీధికి చెందిన అబ్జల్ (52) మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గూడూరు పెద్ద మసీదువీధిలో నివసిస్తున్న అబ్జల్,అల్లాబక్షు సనత్ నగర్లో పెయింట్ పనులకు వెళ్లారు. పై అంతస్తులో పనిచేస్తున్న అబ్జల్, అల్లాబక్షులకు పై నుండి వెళుతున్న 11కేవీ విద్యుత్ తీగలు తగలడంతో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. ఏరియా ఆస్పత్రికి తరలించగా అబ్జల్ మృతిచెందారు. అల్లాబక్షు పరిస్థితి విషమంగా ఉంది. పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఏఐటియుసి ధర్నా

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం వద్ద పనిచేస్తున్న స్వచ్ఛభారత్ పంచాయతీ కార్మికులకు 24 నెలల పెండింగ్ జీతాలను వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ఆంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పారిశుద్ధ్యం ఆరోగ్యం పరిరక్షించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకంలో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ పంచాయతీ కార్మికులకు 24 నెలల జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఒకపక్క పంచాయతీ రాజ్రాష్ట్ర కమిషనర్ జిల్లా డిపిఓలు 15వ ఆర్థిక సంఘం నిధులలో పంచాయతీలో స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది మీరు వెళ్లి కలవండని చెబుతున్న క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని చిన్నిరాజు ఆవేదన వ్యక్తం చేశారు 24 నెలలు జీతాలు ఇవ్వాల్సి ఉంటే ఒక నెలకి ఇస్తామని పంచాయతీ కార్మికులు చెప్పడం విడ్డూరమని కనీసం 10 నెలల జీతాలు అయినా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. స్వచ్ఛభారత్ కార్మికులకు అరువేల నుండి పదివేల రూపాయలు పెంచుతూ జీవో 680 విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్న అమలుకు నోసుకోలేదని కార్మికులకు పని భద్రత ఈఎస్ఐ పిఎఫ్ సర్కిల్ కల్పించాలని కార్మికులపై రాజకీయ వేదింపులు మానుకోవాలని సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన అమలు చేయడం లేదని కార్మికులకు మాస్కులు భ్లౌజులు శానిటైజర్స్ మరియు యూనిఫామ్ ఇవ్వాలని ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికుల సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు అన్నదొరై ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చంద్రబాబుఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు చంద్ర స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు రవి శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఆడుదాం ఆంధ్రతో క్రీడాకారులకు జగనన్న ప్రోత్సాహం

వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం

విశాలాంధ్ర - గూడూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో యువ క్రీడాకారులలో ప్రతిభను వెలికితీసి ప్రోత్సాహించేలా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, గూడూరు వైకాపా ఇంచార్జ్ మేరిగ మురళీ అన్నారు. వైకాపా ముఖ్య నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి దాతృత్వంతో నిర్వహిస్తున్న వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమ వారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. అదేవిధంగా బాధ్యతతో మెలుగుతూ తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా క్రమశిక్షణ కలిగిన జీవన శైలిని యువత అలవర్చుకోవాలన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. వై ఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన వినయ్ బ్లాస్టర్స్ కు ట్రోఫి,15వేలప్రైజ్ మనీ, రన్నర్స్ గా నిలిచిన గాంధీనగర్ ఎలెవన్స్ జట్టుకు ట్రోఫి, రూ.10వేల ప్రైజ్ మనీ మేరిగ మురళీ చేతులు మీదుగా అందించారు. బెస్ట్ బ్యాట్స్మన్‌గా నిలిచిన సాయి, బెస్ట్ బౌలర్ గా పోలయ్యలకు రూ.1116 చొప్పున ప్రోత్సాహక బహుమతి అందించారు. మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు కొండల విద్యాసాగర్, ప్రభు అర్ముగం, చెరుకూరు మురళీల నేతృత్వంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు వాయిగుండ్ల నాగరాజు, అట్ల శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ బూదూరు గురవయ్య, వైకాపా యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి, విభాగం అధ్యక్షులు కొండల విద్యాసాగర్, ప్రభు అర్ముగం, చెరుకూరు మురళీ, కొట్టు అశోక్, యద్దల ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి రామగిరి శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారు కుంభాభిషేకం

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : పిచ్చాటూరు/ నారాయణవనం నెల 7 తేదీ నుంచి ఇచ్చాపూర్ మండలంలో రామగిరి లో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారు ఊంజల్ మండపం ప్రారంభోత్సవం కుంభాభిషేకం కార్యక్రమం జరుగు తుందని ఆలయ నిర్వాహకులు సోమ వారం విలేకరుల సమావేశంలో తెలిపారు రామగిరిలో శ్రీ అంకాల పరమేశ్వర్ అమ్మవారు ఊంజల్ సేవ మండపంను సుమారు 60 లక్షల రూపాయలు వ్యయంతో సెంగుందర్ కుదిరె వీరేందర్ కావకార్ మరియు బోయ సంఘస్తులు వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు మార్చి 7వ తేదీ గురువారం రాత్రి 11 గంటలకు వాస్తు శుద్ధి 8వ తేదీ శుక్రవారం ఉదయం 1.30 గంటలకు పైగా కళశ స్థాపన అవహన ప్రాణ ప్రతిష్ట 3 గంటలకు గణపతి హోమ్ లక్ష్మి హోమ్ ఉదయం 8:30 గంటలకు మీనా లగ్నంలో అమ్మవారు ఉత్సవ విగ్రహాలు ప్రాణవహనం చేసి ఊంజల్ సేవను నిర్వహించడం జరుగుతుందన్నారు ఉదయం 10 గంటలకు అమ్మవారు గ్రామ ఉత్సవం జరుగుతుందన్నారు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు మార్చి 10వ తేదీ ఆదివారం అమావాస్య రోజు ఉదయం 10'18నుంచి 11.22 గంటల వరకు ఊంజల్ మండపాల్లో ఊంజల్ సేవ అభిషేకం అలంకరణ నిర్వహిస్తామన్నారు అలాగే ప్రతి నెల అమావాస్య రోజున శుద్ధి అభిషేకం అలంకరణ ఊంజల్ సేవను ఘనంగా నిర్వహిస్తామన్నారు అలాగే ప్రతి నెల పౌర్ణమి రోజు శుద్ధి అభిషేకం అలంకరణతో భక్తులకు దర్శనం భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరలించాలని కోరారు.

మోదీ అరాచక పాలనకు చమరగీతం పాడాలి

విశాలాంధ్ర - గూడూరు : కేంద్రంలో బీజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అవలంభిస్తున్నారని వామపక్ష నేతలు అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో రైతులు, కార్మికుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్. కాలేషా, సీపీఎం సెంట్రల్ కార్యదర్శి జోగి శివ కుమార్, పాముంజ మణి, సురేష్, ప్రసాద్, సీఐటీయూ నాయకులు రమణయ్య, ఏఐటీయూసీ నేతలు ఎంబేటి చంద్రయ్య, నారాయణ పాల్గొన్నారు.

నకిలీ పాసుపుస్తకాలతో చెరువును అమ్మిన తల్లి కొడుకు

విశాలాంధ్ర-చౌడేపల్లి :మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ గాండ్లపల్లి మజారా సర్వే నెంబర్ 320/5 లో 0.4 సెంట్లు,320/6 లో 0.6 సెంట్లు భూమిని తన తల్లి కంపల్లి లక్ష్మమ్మ పేరున ఉందని చెరువు సర్వే నెంబర్లు వేసి అమ్మేసిన విషయం ఆలస్యంగా బయటపడింది.వివరాలు ఇలా ఉన్నాయి మండలం లోని చారాల గ్రామపంచాయతీ కురప్పల్లికి చెందిన కంపల్లి లక్ష్మమ్మ కు దుర్గసముద్రం గ్రామపంచాయతీ గాండ్లపల్లి వద్ద భూములు కలవు ఐతే ఆ భూములను అమ్ముటకు లక్ష్మమ్మ నిర్ణయించుకున్నది.ఈ విషయం తన కుమారుడు జయచంద్ర కు తెలియజేసింది.ఐతే గాండ్లపల్లికి చెందిన తలారి రెడ్డెప్ప భూమి కొనుగోలుకు మక్కువ చూపాడు.ఐతే జయచంద్ర కుటుంబం రెడ్డెప్పకు చిన్నతనం నుంచి ఉన్న పరిచయం,పైగా జయచంద్ర చెరువు సర్వేనెంబర్లు వేసిన పాసుపుస్తకములు చూసి కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నారు.అందులో 320 సర్వే నెంబర్లు కొంటేనే మిగతాభూములు ఇస్తామని కండిషన్ పెట్టడం తో సెంటు 8500/- లతో పది సెంట్లు 85000 లకు రెడ్డెప్ప తన భార్య రాధమ్మ పేరున కొనుగోలు చేశాడు. అయితే రిజిస్ట్రేషన్ సమయం లో చెరువు నెంబర్లు గల భూమి మాత్రం అసైన్ మెంట్ భూమని దాన్ని అసైన్ మెంట్ ఫైల్ ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు చేయించుకోవాలని,మిగతా భూములు రిజిస్ట్రేషన్ చేయించారు.ఆరోజు మొత్తం నగదు ఒకలక్షాఎనభై ఐదువేలరూపాయలు జయచంద్ర తీసుకున్నాడు.ఐతే సదరు చెరువులకు సంబంధించిన భూములు మాత్రం కేవలం పది వేలరూపాయలకు దస్తావేజులు రాశారని,అందులోనూ శాశ్వత విక్రయం రాశారని,సదరు భూమి పిత్రార్జితముగా లభించిన దని,దానిపై ఎటువంటి దావాలుకూడా లేవని చెక్కుబందులు ఇలా ఉన్నాయి. తూర్పున అగిస్తప్ప ,మల్లికార్జున జమీను, పడమర అగిస్తప్ప



జమీను,ఉత్తరం మల్లికార్జున జమీను,దక్షిణం చెరువు.అని తెల్పియున్నారు.అయితే ఇక్కడ జయచంద్ర తన అధికార బలం ఉపయోగించి చెరువు బెంచ్ ను వీళ్ళ భూమికి అవతలి వైపు తీయించాడు.అందుకే రెడ్డెప్ప సునాయాసంగా కొనగలిగాడని తెలుస్తుంది.ఈ విషయం పైన పెద్దమనుషుల సమక్షం లో వివరణ అడగ్గా మీతో నాకేం పని లేదని,మీరేం చేస్తారో చేసుకోండని జయచంద్ర అన్నాడని అతను వాపోయాడు.నకిలీ పాసుపుస్తకాల తో ఏమితెలియని మమ్మలను ఏమార్చి చెరువును అమ్మిన తల్లి కంపల్లి లక్ష్మమ్మ,ఆమె కుమారుడు జయచంద్రపై పోలీసులకు పిర్యాదు చేయనున్నట్లు రెడ్డెప్ప తెల్పాడు.

నగరపాలక సంస్థ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- ఏఐటియూసీ గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు నగర పాలక సంస్థలోనీ పారిశుద్యం విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల చేత డంపింగ్ బిన్ బాక్స్ లో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని కింద కుమ్మరించి సెక్రికేషన్ చేయడానికి వ్యతిరేకిస్తూ సోమవారం చిత్తూర్ నగర్ పాలక సంస్థ కార్యాలయం ముందు పారిశుద్యం కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో చక్రి కేషన్ చేపట్టకపోయినా చిత్తూరు నగరపాలక సంస్థలో మాత్రం సెక్రికేషన్ పేరుతో అధికారులు వేధించడం శోచనీయం అన్నారు. చిత్తూరు నగర పాలక సంస్థ నగరాల్లో ఉన్నటువంటి ప్రతి ఇంటికి రెండు బకెట్లను, డబ్బాలను గృహ యజమానికి ఇచ్చి తడి చెత్త ,పొడి చెత్త వేరు చేయమని ఇచ్చిన రెండు డబ్బాల్లో వేయాలని మీరు అవగాహన కల్పిస్తే శుభ్రం అవుతుందని అన్నారు పారిశుద్ధ్య కార్మికులు తీసుకెళ్తారని కాని ప్రజలను చైతన్య పరచకుండా రోడ్డుల్లో కూడలిలో ఉన్నటువంటి డంపింగ్ బాక్సులు ఉన్నటు వంటి చెత్తాచెదారాన్ని ,వ్యక్తపదార్థాలని కింద కుమ్మరించి చేతులతో కార్మికులు వేరు చేయడం వల్ల అంటూ రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆ చెత్తాచెదారంలో ఉన్నటువంటి సూదులు, బ్లేడ్లు ,సీసా పెంకులు చేతులకు గుచ్చుకొని రక్త గాయం అయి ఇన్ఫెక్షన్ వల్ల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉన్నప్పటికీ చిత్తూర్ నగరపాలక సంస్థ సంబంధించిన పారిశుద్ధ విభాగం అధికారులు కార్మికులను వేధించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని పనిని ఇక్కడ ఎందుకు చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు గ్రీన్ ట్రిబ్యునల్ పారిశుద్ధ్య కార్మికుల చేత సెక్రికే షన్ చేయవద్దని తీర్పు ఆదేశం ఇచ్చినప్ప టికీ చిత్తూర్ నగరపాలక సంస్థలో మాత్రం వేధించడం, చేయకపోతే ఉద్యోగం నుండి నిలిపి వేస్తామని బెదిరించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గత నాలుగు సంవత్సరాలగా పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫారం, చెప్పులు, సోపులు, నూనె ఇవ్వడంలో లేని శ్రద్ధ సెక్రికేషన్ చేయించడం ధర్మమాఅన్నారు. చక్రి కేషన్ వల్ల కార్మికులకు ఏదైనా అంటురోగాలు వచ్చి మరణిస్తే కార్మికుల కుటుంబాలను రోడ్డుపా లయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కుటుం బాలకు అధికారులు బాధ్యత వహించగలరా అని ప్రశ్నించారు .పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్న య్య కార్మికులను వేధించడమే కాకుండా పని నుండి నిలిపివేస్తామని బెదిరించడమే కాకుండా కార్మికుల ,కార్మికుల మధ్యలో విభేదాలు సృష్టించి గొడవ లు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అనేక సార్లు చెప్పినప్పటికీ ఆయన పద్ధతి మార్చుకోలేదని అన్నారు కార్మి కులు అనారోగ్యంగా నిలిచిపోయిన వారిని చేర్చుకోవడానికి అధికారులు చుట్టూ తిరుగుతూ చేతులు తడపాల్సిందని వాపోయారు .సానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య బదిలీ కాకుండా చాలాకాలంగా చిత్తూరు నగర పాలక సంస్థల్లోనే విధులు నిర్వహించడం ఎంతవ రకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కమిషనర్, ఆరోగ్యశాఖ అధికారి జోక్యం చేసుకొని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి చిత్తూర్ నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం పరిశుభ్రం చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో దశల వారి పోరాటం తప్ప వేరే మార్గం లేదని తెలిపారు నిరసన కార్యక్రమంలో ఏఐటీ యూసీ నాయకులు కే రమాదేవి కేమని పి రఘు పి గజేంద్రబాబు తో పాటు యూనియన్ నాయకులు దొరసామి జయశంకర్ వరలక్ష్మి సురేష్ సుగుణ చిత్ర వినాయక ఈశ్వర్ సుకన్య అరుణ కుమార్ వరదేశి బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ "స్పందన"కు 151 వినతులు

- అర్జీలు స్వీకరించిన డిఆర్ఓ పెంచల్ కిషోర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా చేపట్టిన "స్పందన" కార్యక్రమంలో సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయానికి మొత్తం 151 వినతులు అందాయి. వాటిలో ఎక్కువగా రెవిన్యూ శాఖకు సంబంధించి 122 వినతులు అందడం గమనార్హం. ఈసారి జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్ఓ) పెంచల్ కిషోర్ ప్రజల నుంచి వినతుల అర్జీలను తీసుకున్నారు. వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్థవంతంగా పరిష్కారం చూపాలని డిఆర్ఓ పెంచల్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన "స్పందన" గ్రీవెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండరామిరెడ్డి, చంద్రశేఖర్, దేవేంద్ర రెడ్డి, మురళి కూడా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖ - 122, ఎంపిడిఓ -3, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ - 4, అసిస్టెంట్ ఇంజనీర్ -1, ఏపీఎస్పీడీసీఎల్ -1, హౌసింగ్- 2, మునిసిపాలిటీ- 3, ప్రాజెక్టు డైరెక్టర్ డబ్ల్యూ. డి. సి.డబ్ల్యూ -2, సూపరింటెండెంట్ ఇంజనీర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -1, డి.పి. ఓ - 2, ఎస్. పి - 3, స్టాంప్ రిజిస్ట్రేషన్ -1 , ఎస్ఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ -1, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీస్ -1, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ -1, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ -1, సోషల్ వెల్ఫేర్ -1, డిస్ట్రిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీస్ -1 వెరసి మొత్తం 151 వినతులు అందాయని జిల్లా అధికారులు తెలిపారు. సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను డిఆర్ఓ ఆదేశించారు.

వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్

- ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు -2024ను తిరుపతి జిల్లాలో అన్ని బ్యాంకుల వద్ద మార్చి 1వ తేదీ వరకు నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. జిల్లా స్థాయిలో మంగళవారం(నేడు) తిరుపతి గవర్నమెంట్ హై స్కూళ్ళ లో వ్యాసరచన, బుధవారం(రేపు) పిచ్చటూరులో క్విజ్, 29వ తేదీన గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పాకాల క్రాస్ వర్డ్స్ ద్వారా ఆర్థిక అక్షరాస్యత పై కాంపిటేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మూడు విభాగాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ క్యాటగిరి కింద సర్టిఫికెట్స్ తో పాటు ప్రైజ్ మనీ అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, బ్యాంక్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దన్వంత్ కుమార్, స్టేట్ బ్యాంక్ అధికారి గిరి కుమార్, కరూర్ వైశ్యా బ్యాంక్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అవధాన కళ్యాణం పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : తెలుగు పద్యం ఎల్లలు దాటి అనేక దేశాలకు వ్యాపించడం సంతోషం కలిగిస్తోందని అచార్య దామోదర నాయుడు అన్నారు. విశ్వశ్రీ సాహితీ సమాఖ్య, తిరుపతి ఆధ్వర్యం లోఅవధాన కల్యాణం గ్రంథావిష్కరణ సోమవారం, సాయంత్రం, చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం, బైరాగి పట్టెడలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవధాని తన పుస్తకం రూపొందించడం లో పాటించిన విధానం, భగవంతుని కంటే ముందుగా తల్లిదండ్రులను గౌరవించడం మంచి సంప్రదాయ మని తెలిపారు. అవధానంలో పఠించిన పద్యాలతో పుస్తకం రావడం మంచి విషయం అన్నారు. కార్యక్రమ నేపథ్యం గురించి శతావధాని ఆముదాల మురళి ప్రసంగించారు, మరో అతిథి సముద్రాల విజయానంద్ అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు మాలేపట్టు పురుషోత్తమాచారి పుస్తక సమీక్ష నిర్వహించారు. చివరగా అవధాన కళ్యాణం పుస్తక రచయిత, అవధాని తటవర్తి కళ్యాణ చక్రవర్తి తన స్పందన తెలిపారు. మన్నవ గంగాధర ప్రసాద్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమానికి వందన సమర్పణ వేమూరి జయరాం ప్రసాద్ చేశారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వరయ్య,ఆకుల మల్లేశ్వర రావు, ఏనుగు అంకమ నాయుడు, టెంకాయలు దామోదరం, కృష్ణ స్వామి రాజు, సురేంద్ర రొద్ద, పేరూరు బాలసుబ్రమణ్యం, నేమిలేటి కిట్టన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డి.ఆర్.అరుణ కుమారికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగం పరిశోధన విద్యార్థి డి.ఆర్.అరుణ కుమారి మహిళా వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య జీవన జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ విభాగ ఆచార్యులు వై.ఇందిరా ముజీబ్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ డెవలప్మెంట్ ఆఫ్ బ్రెయిన్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ ఆఫ్ సెలెక్టెడ్ సిఎన్ఎస్ డ్రగ్స్ అనే అంశం పై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించి నట్లు ఆమె వెల్లడించారు. ఇందుకుగాను అరుణ కుమారికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు చెప్పారు. అరుణ కుమారికి డాక్టరేట్ రావడం పట్ల పలు వురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

రాహు-కేతు పూజల్లో రష్యా భక్తులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో సోమవారం రష్యాకు చెందిన 15మంది భక్తులు పాల్గొన్నారు. వీరందరూ ప్రత్యేక రాహు-కేతు పూజలు చేసుకున్నారు. రాహు-కేతు పూజల అనంతరం వీరు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వీరికి ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీసిటీని సందర్శించిన సింగపూర్ సీనియర్ అధికారులు

విశాలాంధ్ర- సత్యవేడు: సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎంటర్ప్రైజ్ సింగపూర్ ఈఎస్జి ఏజెన్సీకి చెందిన తొమ్మిది మంది సీనియర్ అధికారుల ప్రతినిధి బృందం సోమవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) శివశంకర్ వారికి సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, ప్రత్యేకతలు, ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థ, ఇక్కడ వ్యాపారవేత్తలకు కలిగే నిర్దిష్ట ప్రయోజనాలు, ప్రోత్సాహకాలను వివరించారు. శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, పరిశ్రమల అనుకూల వాతావరణం పట్ల సంతృప్తి చెందిన సింగపూర్ అధికారులు,భారీ పారిశ్రామికవాడ అభివృద్ధి చేయడంలో శ్రీసిటీ యాజమాన్యం చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. శ్రీసిటీ వాతావరణం తమను ఎంతగానో ఆకట్టుకుందంటూ బృందంలో ఒకరైన ఎలీన్ లీ పేర్కొన్నారు. శ్రీసిటీలోని అనేక ప్రయోజనాల దృష్ట్యా, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు పలు సింగపూర్ కంపెనీలు మొగ్గుచూపుతాయన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఈ పర్యటనపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ,ఈఎస్జీ సీనియర్ అధికారులు శ్రీసిటీని సందర్శిం చడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ తరహా పర్యటనలు సింగపూర్, భారత్ల మధ్య వ్యాపార సంబంధాలను మరింత మెరుగుపరుస్తాయన్నారు. ఈ పర్యటన ఫలితంగా సింగపూర్ నుండి మరిన్ని పెట్టుబడులు రావడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. శ్రీసిటీ మౌళిక సదుపాయాలను పరిశీలించడం, ఇక్కడ వ్యాపార సామర్థ్యాన్ని అంచనా వేయడం, పెట్టుబడి అవకాశాలను అన్వేషించడం లక్ష్యంగా ఈఎస్జీ అధికారుల పర్యటన సాగింది. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా వివిధ అంశాలపై ప్రశ్నలడిగి వారు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కాగా సింగపూర్కు చెందిన చిన్న మధ్య తరహా మరియు భారీ సంస్థల వ్యాపార వృద్ధికి ఎంటర్ప్రైజ్ సింగపూర్ ఈఎస్జి ఉపయోగ పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా 35 చోట్ల, భారతదే శంలో ఢిల్లీ, ముంబై, చెన్నైలలో దీని కార్యాలయాలు ఉన్నాయి.